# క్రై౦ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దినపత్రిక

సంపుటి : 03    సంచిక : 98    గురువారం 08-01-2026    పేజీలు : 4    వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రై౦ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


# క్రైమ్ కౌంటర్ జాతీయ తెలుగు దినపత్రిక డైరీ ఆవిష్కరణ...



మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకి ఐపిఎస్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: – గురువారం మహబూబ్ నగర్ జిల్లా ఎస్పి కార్యాలయంలో క్రైమ్ కౌంటర్ జాతీయ తెలుగు దినపత్రిక డైరీని జిల్లా ఎస్పీ జానకి ఐపిఎస్ ఆవిష్కరించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నేటి సమాజంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రస్తుతం ప్రజలకు అధికారులకు వారధిగా పనిచేస్తున్నారు కీలక పాత్ర పోషించడంలో నేటి సమాజంలో విలేకరులు పనిచేస్తున్నారు. అని జిల్లా ఎస్పీ జానకి ఐపిఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ కౌంటర్ జాతీయ తెలుగు దినపత్రిక తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి శేఖర్ పాల్గొన్నారు.

## ఊరుకొండ మండలాన్ని తీసుకొని పోయి జడ్చర్ల రెవెన్యూ డివిజన్ కలపడం విడ్డూరం...



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి ఉరుకొండ: – ఊరుకొండ మండల నర్సంపల్లి గ్రామంలో. బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ కు కూత పెట్టు దూరంలో ఉన్న ఊరుకొండ మండలాన్ని తీసుకొని పోయి జడ్చర్ల రెవెన్యూ డివిజన్ నూతనంగా ఏర్పాటు చేసి నా ఊరుకొండ మండలాన్ని జడ్చర్లలో కలపాలని. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నిన్న అసెంబ్లీలో మాట్లాడిన మాటలు విడ్డూరంగా ఉన్నాయి ఎమ్మెల్యే ఏ స్వార్థం కొరకు మాట్లాడిందో అర్థం కావడం లేదు ఆనాడు ప్రజల సౌకర్యార్థం, పరిపాలన సౌలభ్యం కొరకు , ప్రజాభిప్రాయ సేకరణ మేరకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి అమర నిరాహార దీక్ష చేపట్టి అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ సాధించుకొని, ఊరుకొండ గేటు పైన అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో టెంటు వేసి కూర్చొని ఉద్యమాల ద్వారా 16 గ్రామ పంచాయతీల తీర్మానాల మేరకుఆనాటి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ , చర్ల లక్ష్మారెడ్డి గారి ఆశీస్సులతో మండలాన్ని సాధించుకోవడం జరిగింది. కష్టపడి ఉద్యమాలు చేసి సాధించుకున్న మండలాన్ని తమ సొంత ప్రయోజనాల కొరకు జెడ్ చర్ల లో కలపాలని మాట్లాడుతున్నారు. ఇప్పటికే ఊరుకొండ మండల ప్రజలు జడ్చర్లకు ఓటు వేసి కల్వకుర్తి లీడర్ల తోటి పనిచేయించుకోవడం చాలా బాధాకరంగా ఉంది ఊరుకొండ మండల ప్రజలకు కల్వకుర్తి అతి దగ్గరలో 10 కిలోమీటర్ల దూరంలో ఉంది జడ్చర్ల 30 కిలోమీటర్ల దూరంలో ఉన్నది ప్రతినిత్యం కల్వకుర్తికి ఉర్కొండ మండల ప్రజలు రోజుకు మూడు సార్లు నాలుగు సార్లు వాళ్ల అవసరాల కొరకు వస్తూ పోతూ ఉంటారు ప్రజల సౌకర్యార్థం కల్వకుర్తి లోనే రెవెన్యూ డివిజన్లో ఉర్కొండ మండలం ఉండాలి కొత్తగా ఏర్పడే జిల్లా కల్వకుర్తిలో మా ఊరుకొండ మండలం కూడా ఉండాలి ఇందులో ఎలాంటి మార్పులు చేర్పులు జరుగుతే ఊరుకునేది లేదు మళ్లీ ఉద్యమాలతోటి మా మండలాన్ని జడ్చర్లలో కలపకుండా ఎంతైనా పోరాటం చేస్తామని ఎమ్మెల్యే మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తా ఉన్నాం ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, తాడెం చిన్న, అరవింద్ గౌడ్, కొమ్మగోని వెంకట్ గౌడ్ . పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ అకస్మిక తనిఖీ:



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: – కల్వకుర్తి అంబులెన్స్ లో అత్యవసర పరికరాలను మరియు రికార్డులను పరిశీలించి ఆపద సమయంలో ప్రాణాలను కాపాడాలని సంఘటన నీకు తెలుసుకోవడం జరిగింది కస్మిక తనిఖీలో భాగంగా సిబ్బందికి సూచనలు చేయడం జరిగింది ఈ యొక్క తనిఖీలో భాగంగా ఉమ్మడి రంగారెడ్డి నాగర్ కర్నూల్ ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహిద్ మరియు జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసులు మరియు సిబ్బంది మహేష్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చిలుకూరు పిఎస్ లో నాడు కానిస్టేబుల్, నేడు ఎస్సైగా బాధ్యతలు





క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: – కల్వకుర్తి అంబులెన్స్ లో అత్యవసర పరికరాలను మరియు రికార్డులను పరిశీలించి ఆపద సమయంలో ప్రాణాలను కాపాడాలని సంఘటన నీకు తెలుసుకోవడం జరిగింది కస్మిక తనిఖీలో భాగంగా సిబ్బందికి సూచనలు చేయడం జరిగింది ఈ యొక్క తనిఖీలో భాగంగా ఉమ్మడి రంగారెడ్డి నాగర్ కర్నూల్ ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహిద్ మరియు జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసులు మరియు సిబ్బంది మహేష్ శ్రీనివాసులు పాల్గొన్నారు.


## ముందస్తు ట్రాఫిక్ చర్యలు





ఎస్పీ డి.జానకి, ఐపిఎస్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: – సంక్రాంతి పండగ సందర్భంగా రాష్ట్ర రాజధాని నుండి మరియు వివిధ జిల్లాల నుండి సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికుల రాకపోకలు అధికంగా ఉండనున్న నేపథ్యంలో, మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపిఎస్ గారు నేషనల్ హైవేఉ44 పరిధిలోని బాలానగర్ ఫ్లైఓవర్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బాలానగర్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కొనసాగుతున్న కారణంగా పండగ ప్రయాణికులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ జానకి సంబంధిత నేషనల్ హైవే అథారిటీ అధికారులకు మరియు నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. అనంతరం రాజాపూర్ గ్రామము నందు కూడా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యంగా పనులను వేగవంతం చేయాలని, అవసరమైన చోట్ల స్పష్టమైన దిశా సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పండగ రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాల రాకపోకలు కొనసాగేందుకు పోలీస్ శాఖ సమన్వయంతో అవసరమైన ట్రాఫిక్ నిర్వహణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా ముందస్తుగా ఈ సూచనలు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ జానకి ఐపిఎస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు, ఫ్లైఓవర్ కాంట్రాక్టర్, బాలానగర్ ఎస్ఐ లెనిన్, రాజాపూర్ ఎస్సై శివానందం తో పాటు బాలానగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన.

హుజూర్ నగర్ లో 40 కోట్ల రూపాయలతో ఏటిసి, ఆరు కోట్ల రూపాయలతో ఐటిఐ కళాశాల నిర్మాణం

ఏ టి సి విద్యార్థులతో ముఖాముఖి

ఏటిసికి త్రాగునీటి సరఫరా టాయిలెట్స్ రవాణా సదుపాయం కల్పనకు నిధులు మంజూరు చేసిన మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



## మాడ్గుల గ్రామపంచాయతీ అభివృద్ధికి..



రూ. 1,50,000 లతో ఎల్ఈడి లైట్స్ ఏర్పాటుకు సహకారం...

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారం..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా: – మాడ్గుల గ్రామపంచాయతీఅభివృద్ధిలో బాగంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం కోరిక మేరకు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాడ్గుల పంచాయతీ పరిధిలోఎల్ఈడి లైట్స్ మరియు ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయుటకురూ. 1,50,000/–ల చెక్కును గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ లతో పాటు పాలకవర్గం సబ్యులకు ఐక్యత ఫౌండేషన్ సబ్యులు జైపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ ముదేంటి రజిత దేవయ్య గౌడ్ మరియు ఉప సర్పంచ్ సూదిని శరత్ రెడ్డి మాట్లాడుతూ.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని గ్రామ పంచాయతీ అభివృద్ధికి అడిగిన వెంటనే స్పందించి ఎల్ఈడి లైట్స్ ఏర్పాటుకు ఒక లక్ష యాబై వేల రూపాయలు విరాళం అందజేసిన సందర్భంగా వారికి మాడుగుల గ్రామ పంచాయతీ పాలక వర్గం తరుపున మరియు ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. మాడుగుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి ,మాడ్గుల మాజీ సర్పంచ్ సూదిని కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్, సీనియర్ నాయకు సూదిని కోదండ వెంకట్ రెడ్డి, వార్డ్ మెంబర్లు మిద్దె రాములు, పర్వతాలు, పులికంటి సైదులుమరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పి ఓ సి ఎస్ ఓ కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష..




బాధితురాలికి రూ. 5 లక్షల పరిహారం ఉ కేసు విజయవంతానికి కృషి చేసిన పోలీస్, న్యాయశాఖ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: – మహబూబ్నగర్ జిల్లాలోని మహిళలు & పిల్లలపై నేరాల పి ఓ సి ఎస్ ఓ ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయమూర్తి తమన్ రాజ రాజేశ్వరి అత్యాచారం మరియు పోక్సో కేసుల విచారణ కోసం ప్రత్యేక సెషన్స్ న్యాయమూర్తిగురువారం కీలక తీర్పు వెలువరించారు. భూత్పూర్ మండలం, కొత్తూరు గ్రామానికి చెందినచిట్ల పల్లి సతయ్య, తండ్రి రాములు, వయస్సు 47 సంవత్సరాలు, వృత్తి ఉ వ్యవసాయం అనే నిందితుడు, తేదీ 23-05-2023 నాడు మైనర్ బాలికపై లైంగిక దాడి చేసినట్లు నేరం రుజువుకావడంతో, న్యాయస్థానం అతనికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటురూ. 10,000/– జరిమానా విధించింది. అలాగే బాధిత బాలికకు రూ. 5,00,000/– ఐదు లక్షల రూపాయలు. పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ కేసులో మొత్తం 8 మంది సాక్షులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా, అప్పటి భూత్పూర్ ఎస్ఐ బాస్కర్ రెడ్డి కేసు నమోదు చేయగా, భూత్పూర్ సీఐ రజిత రెడ్డి సమగ్ర దర్యాప్తు నిర్వహించి చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుతం భూత్పూర్ సీఐగా ఉన్న రామకృష్ణ పర్యవేక్షణలోకోర్టు లైజన్ ఆఫీసర్ చంద్రశేఖర్ పిసి–31), పీసీ అరవింద్, ఏఎస్ఐ బాలకృష్ణ లు సాక్షులను కోర్టులో హాజరుపరచడంలో కీలక పాత్ర పోషించారు.


2 లో

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్ రిమాండ్కు తరలింపు....

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: - కల్వకుర్తి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెం. 93/2025 యు.ఎస్ 3314. 305 బి ఎన్ ఎస్ కేసు దర్యాప్తులో భాగంగా, తేదీ 30.07.2025న ఎ 3 నుంచి ఎ 5 వరకు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపినారు. వారి ఒప్పుకోలు ఆధారంగా ఎ 1, ఎ 2లను పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగుతుండగా, ఎ1 తెలుగు మల్లెపుల నాగిరెడ్డిని 13.10.2025న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురం జిల్లా, వడపనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ నెం. 63/2025 యుఎస్ 105, 125 ఎ బి ఎన్ ఎస్ కింద అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపినట్లు విశ్వసనీయ సమాచారం అందింది. అట్టి సమాచారం మేరకు, కల్వకుర్తి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెం. 93/2025, 94/2025 మరియు 270/2025 యుఎస్ 331.4, 305 బి ఎన్ ఎస్ కేసులలో ఏ1 అరెస్టును క్రమబద్ధీకరించేందుకు జె ఎఫ్ సి ఎం కల్వకుర్తి ద్వారా ప్రొడక్షన్ వారెంట్ జారీ చేయించి, అతనిని కోర్టు ముందు హాజరుపరిచారు. తదనంతరం తేది: 10.11.2025 రోజు జె ఎఫ్ సీఎం కల్వకుర్తి ద్వారా కల్వకుర్తి ఎస్సై 4 రోజుల పోలీస్ కస్టడీ ఉత్తర్వులు పొందారు. తేదీ 11.11.2025న ఎ1 ను అనంతపురం జిల్లా జైలు నుండి తీసుకువచ్చి విచారించగా, అతను నేరాలను అంగీకరించాడు. అయితే దర్యాప్తులో సహకరించకుండా తప్పుడు సమాచారం ఇచ్చి దర్యాప్తును అడ్డుకునే ప్రయత్నం చేశాడు. 13.11.2025న కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌లో చట్టబద్ధమైన పోలీస్ కస్టడీలో ఉండగా, అనారోగ్యంగా నటించి బాత్రూమ్ కిటికీ గుండా ఎక్కి పోలీస్ కస్టడీ నుండి తప్పించుకున్నాడు. అనంతరం కల్వకుర్తి సీఐ నాగార్జున ఆధ్వర్యం లో ప్రత్యేక గాలింపు బృందాలను ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల్లో విస్తృత గాలింపు చర్యలు చేపట్టగా, తేదీ 06.01.2026 రాత్రి సుమారు 2230 గంటలకు హైదరాబాద్‌లోని ఎల్‌బి నగర్ ఎక్స్ రోడ్ వద్ద కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సిబ్బంది మరియు మల్కాజ్ గిరి - భువనగిరి సీసీఎస్ పోలీసుల సహకారంతో ఎ1 తెలుగు మల్లెపుల నాగిరెడ్డి . తెలుగు నాగిరెడ్డిని పట్టుకున్నాము. ఈ రోజు అతనిని గౌరవనీయ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగిందని కల్వకుర్తి సిఐ నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు.

# పి ఓ సి ఎస్ ఓ కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష..



బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం ఉ కేసు విజయవంతానికి కృషి చేసిన పోలీస్, న్యాయశాఖ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ


క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: - మహబూబ్‌నగర్ జిల్లాలోని మహిళలు & పిల్లలపై నేరాల పి ఓ సి ఎస్ ఓ ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయమూర్తి తమన్ రాజ రాజేశ్వరి అత్యాచారం మరియు పోక్సో కేసుల విచారణ కోసం ప్రత్యేక సెషన్స్ న్యాయమూర్తిగురువారం కీలక తీర్పు వెలువరించారు.భూత్పూర్ మండలం, కొత్తూరు గ్రామానికి చెందినచిట్ల పల్లి సతయ్య, తండ్రి రాములు, వయస్సు 47 సంవత్సరాలు, వృత్తి ఉ వ్యవసాయం అనే నిందితుడు,తేదీ 23-05-2023 నాడు మైనర్ బాలికపై లైంగిక దాడి చేసినట్లు నేరం రుజువుకావడంతో,న్యాయస్థానం అతనికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటురూ.10,000/- జరిమానా విధించింది.అలాగే బాధిత బాలికకు రూ.5,00,000/- ఐదు లక్షల రూపాయలు.పరిహారం చెల్లించాలని ఆదేశించింది.ఈ కేసులో మొత్తం 8 మంది సాక్షులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా,అప్పటి భూత్పూర్ ఎస్ఐ బాస్కర్ రెడ్డి కేసు నమోదు చేయగా,భూత్పూర్ సీఐ రజిత రెడ్డి సమగ్ర దర్యాప్తు నిర్వహించి చార్జిషీట్ దాఖలు చేశారు.ప్రస్తుతం భూత్పూర్ సీఐగా ఉన్న రామకృష్ణ పర్యవేక్షణలోకోర్టు లైజన్ ఆఫీసర్ చంద్రశేఖర్ పిసి-31),పీసీ అరవింద్,ఏఎస్ఐ బాలకృష్ణ లు సాక్షులను కోర్టులో హాజరుపరచడంలో కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా కేసు విజయవంతంగా ముగియడానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని మరియు న్యాయశాఖ అధికారులనుజిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.ఇలాంటి నేరాలపై కఠిన చర్యలు తప్పవని, మహిళలు మరియు బాలల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# చిలుకూరులో బీఆర్ఎస్ అభినందన సభ



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు జనవరి 7

చిలుకూరు మండల రిపోర్టర్ సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ అభినందన చాలా గర్వంగా నిర్వహించారు. ఈ సభ నిర్వహించడానికి గల కారణం మొన్న జరిగినటువంటి గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచినటువంటి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు నెంబర్లకు ఘనంగా సత్కారం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ సభలో పాల్గొన్నటువంటి మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మరియు మండల పార్టీ అధ్యక్షులు, జానకి రామాచారి, కార్యదర్శి అంబాల రాంబాబు, పి ఏ సి ఎస్ చైర్మన్ అలస కాని జనార్ధన్, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య,



పోలేను గూడెం వీరాంజనేయులు, అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, అమర్ గాని లింగరాజు, పాషా, నాగరాజు, మాధవరపు శీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన.



హుజూర్ నగర్ లో 40 కోట్ల రూపాయలతో ఏటిసి,ఆరు కోట్ల రూపాయలతో ఐటిఐ కళాశాల నిర్మాణం ఏ టి సి విద్యార్థులతో ముఖాముఖి

ఏటిసికి త్రాగునీటి సరఫరా టాయిలెట్స్ రవాణా సదుపాయం కల్పనకు నిధులు మంజూరు చేసిన మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్ నగర్ జనవరి 07 :- యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేసిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.హుజూర్ నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఐటిఐ కళాశాల నిర్మాణ పనుల పురోగతిని బుధవారం మంత్రి పర్యవేక్షించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏటీసీ ద్వారా అందించే శిక్షణలో ఆటోమేషన్, రొబోటిక్స్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, 3డి లెజర్ ప్రింటింగ్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, సిఎన్ సి మిషన్ టెక్నీషియన్ లాంటి ఆధునిక కోర్సులు ఉన్నాయని 2025-26 సంవత్సరం లో 172మంది విద్యార్థులు శిక్షణ తీసుకుంటున్నారని వారందరికీ నైపుణ్యాలు నేర్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా అధ్యాపకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో రోబోటిక్స్ లో శిక్షణ తీసుకుంటున్న లింగగిరి గ్రామానికి చెందిన శ్రీలత, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్ లో శిక్షణ తీసుకుంటున్న రాయనిగూడెం గ్రామానికి చెందిన ఉషారాణి, శ్రావణి లతో మాట్లాడినారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో శిక్షణ తీసుకుంటున్న ప్రతి ఒక్కరికి శిక్షణ పూర్తయిన తర్వాత ఉద్యోగం కల్పించేందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో త్రాగునీటి వసతి,టాయిలెట్స్ ఏర్పాటు, రవాణా సదుపాయం కల్పించేందుకు వెంటనే నిధులు మంజూరు చేస్తానని మంత్రి ప్రకటించారు.అనంతరం 6 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఐటిఐ కళాశాల భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి నాణ్యత పాటిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేసి ,జూన్ నాటికి తరగతి గదులు నిర్వహించేలా అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి కే నరసింహ, ఏటీసీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ రెడ్డి, అధ్యాపకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.


# ఆర్మ్డ్ డిఎస్పీ నరసింహ చారికి రాష్ట్ర స్థాయి పోలీస్ సేవా పతకం



అభినందించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్

క్రైమ్ కౌంటర్ న్యూస్ సూర్యాపేట జనవరి 07తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉద్యోగుల ప్రతిభ అవార్డు ప్రకటించడం జరిగింది. సూర్యాపేట జిల్లా పోలీస్ ఆర్మ్డ్ విభాగం నందు పని చేస్తున్న డిఎస్పీ నరసింహ చారి కి పోలీస్ సేవా పతకం లభించినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు, ఎస్పి గారు అభినందించి శుభాకాంక్షలు తెలిపినారు.

# తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు..




తెలంగాణలో మరోసారి భారీగా ఐపీఎస్‌ల బదిలీలు జరిగాయి. కొందరికి ట్రాన్స్‌ఫర్లు కాగా.. మరికొందరికి కొత్తగా పోస్టింగ్‌లు ఇచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీగా డీసీపీలను బదిలీ చేశారు. నగరంలోని 4 కమిషనరేట్ల పరిధిలో భారీ ఎత్తున డీసీపీల ట్రాన్స్‌ఫర్లు జరిగాయి. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 20 మంది ఐపీఎస్‌లకు బదిలీలు, పోస్టింగ్‌లు కల్పించారు. తెలంగాణ పోలీస్ శాఖలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా భారీగా ఐపీఎస్‌లకు స్థాన చలనం కల్పిస్తూ.. పోలీస్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న నాలుగు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న డీసీపీలను భారీ మొత్తంలో బదిలీ చేస్తూ తెలంగాణ హోంశాఖ ఉత్తర్వులు వెలువరించింది. కొత్తగా ఏర్పాటైన జోన్లతోపాటు.. ఇతర విభాగాలకు కూడా ఐపీఎస్‌లను ట్రాన్స్‌ఫర్ చేస్తూ హోంశాఖ ఉత్తర్వులు వెలువరించింది. మొత్తం నాలుగు కమిషనరేట్ల పరిధిలో కొత్తగా ఏర్పాటైన జోన్లకు 20 మంది ఐపీఎస్‌లను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

# విద్యార్థులకు సర్కార్ గుడ్‌న్యూస్..



విద్యార్థులకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నమెంట్ స్కూళ్లలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 16వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ వరకు సాయంత్రం వేళ ఉచితంగా అల్పాహారం అందించాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఇందుకోసం రూ. 4.23 కోట్లు కేటాయించింది. ఫైనల్ ఎగ్జామ్స్ సమయంలో విద్యార్థుల ఏకాగ్రతను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే మార్చి 14వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అద్భుతమైన తీపి కబురు అందించింది. త్వరలో జరగనున్న ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షల దృష్ట్యా.. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించి వారి చదువుకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట ఉచిత అల్పాహారం అందించాలని నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు సాయంత్రం వేళ పౌష్టికాహారాన్ని అందించాలని తెలంగాణ పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది.స్కూల్ విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ కోసం తెలంగాణ ప్రభుత్వం మొత్తం రూ. 4.23 కోట్లను మంజూరు చేసింది. దీనికి సంబంధించి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 16వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ వరకు మొత్తం 19 రోజుల పాటు ఈ ఈవెనింగ్ స్నాక్స్ పంపిణీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూళ్లలోని పదో తరగతి విద్యార్థులందరికీ ఈ అల్పాహారం అందుతుంది. సాయంత్రం వేళ అదనపు గంటలు చదువుకునే విద్యార్థులకు ఉత్సాహాన్ని ఇవ్వడంతో పాటు.. వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి.

మార్చి 14 - ఫస్ట్ లాంగ్వేజ్ (తెలుగు/ఇతర)
మార్చి 18 - సెకండ్ లాంగ్వేజ్ (హిందీ/ఇతర)
మార్చి 23 - థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
మార్చి 28 - మ్యాథమేటిక్స్
ఏప్రిల్ 2 - ఫిజికల్ సైన్స్
ఏప్రిల్ 7 - బయోలాజికల్ సైన్స్
ఏప్రిల్ 13 - సోషల్ స్టడీస్
ఏప్రిల్ 15 - ఒకేషనల్ కోర్స్ / ఓఎస్ఎస్‌సీ పేపర్-1
ఏప్రిల్ 16 - ఓఎస్ఎస్‌సీ పేపర్-2

# ఇందిరమ్మ ఇళ్లు రానివారికి గుడ్‌న్యూస్..



ఇందిరమ్మ ఇళ్లు రాని వారికి తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. త్వరలోనే మరో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు చేయనున్నట్లు ప్రకటించింది. ఇక ఇప్పటికే మంజూరైన ఇళ్లను త్వరగా పూర్తి చేసేలా అధికారులను పరుగులు పెట్టిస్తోంది. మరోవైపు.. మార్చి నెలాఖరు నాటికి మోడల్ కాలనీని పూర్తి చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన మంత్రులు పొంగులేటి, ఉత్తమ్.. అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గూడు లేని ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న భారీ ఇందిరమ్మ ఇళ్ల సముదాయాన్ని పరిశీలించారు.మార్చి 31వ తేదీ నాటికి 2,160 ఇళ్లతో కూడిన మోడల్ కాలనీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాజకీయాలకు తావులేకుండా అర్హులైన పేదలకు మాత్రమే ఇళ్లు కేటాయిస్తామని ఈ సందర్భంగా మంత్రులు స్పష్టం చేశారు. హుజూర్‌నగర్ సమీపంలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇళ్లను దేశానికే ఆదర్శంగా నిలిచే మోడల్ కాలనీగా తీర్చిదిద్దాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి మార్చి 31వ తేదీ నాటికి లబ్ధిదారులకు అందజేయాలని స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్‌కు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని.. ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ నెలలో మరో విడత ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖను నిర్వీర్యం చేసిందని.. తాము అధికారంలోకి రాగానే లబ్ధిదారులకు ప్రతి సోమవారం క్రమం తప్పకుండా బిల్లులు చెల్లిస్తున్నామని మంత్రి వెల్లడించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. 2012లో తాను మంత్రిగా ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగిందని గుర్తు చేశారు. గత 10 ఏళ్లలో నిలిచిపోయిన పనులను ఇప్పుడు తమ ప్రభుత్వం పూర్తి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కాలనీలో కేవలం ఇళ్లే కాకుండా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు వంటి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కేవలం మెరిట్ ప్రాతిపదికన, రాజకీయాలకు అతీతంగా ఇళ్ల కేటాయింపు జరుగుతుందని స్పష్టం చేశారు.



# సిడ్నీ టెస్టులో ఇంగ్లండ్‌కు ఎదురుదెబ్బ..



యాషెస్ సిరీస్ చివరి టెస్టులో ఇంగ్లండ్‌కు ఊహించని షాక్ తగిలింది. కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయంతో మైదానం వీడటంతో జట్టులో ఆందోళన నెలకొంది. ఇప్పటికే సిరీస్‌లో వెనుకబడిన ఇంగ్లండ్‌కు ఇది పెద్ద ఎదురుదెబ్బ. గాయం తీవ్రతపై వైద్య పరీక్షలు జరుగుతున్నాయి. రెండో ఇన్నింగ్స్‌లో స్టోక్స్ బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉన్నా, జట్టు పరిస్థితి క్లిష్టంగా మారింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఆధిక్యం సాధించగా, రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 55 ఓవర్లకు 228/5తో ఉంది. సిడ్నీ వేదికగా జరుగుతున్న యాషెస్ సిరీస్ ఆఖరి టెస్టులో ఇంగ్లండ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. నాలుగో రోజు ఉదయ సెషన్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయంతో మైదానం విడిచిపెట్టాడు. దాంతో ఇంగ్లండ్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఆందోళన మొదలైంది. డ్రా దిశగా సాగుతుంది అనుకున్న టెస్టు ఇప్పుడు ఓడిపోయే పరిస్థితి వచ్చింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 127వ ఓవర్ వేస్తున్న సమయంలో స్టోక్స్ అసౌకర్యానికి గురయ్యాడు. కొంతసేపు నడవలేని స్థితిలో కనిపించిన స్టోక్స్, చివరకు మైదానం విడిచిపెట్టాడు. ఈ విషయంపై ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) స్పందించింది. స్టోక్స్‌కు రైట్ అడక్టర్ మసిల్ స్ట్రెయిన్ ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం అతడిని వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది.సిరీస్‌లో ఇప్పటికే 3 – 1తో వెనుకబడ్డ ఇంగ్లండ్, సిడ్నీ టెస్టులోనూ వెనుకంజలోనే ఉంది. ఈ సమయంలో కెప్టెన్ ఫిట్‌నెస్ ఇంగ్లండ్‌కు కీలక అంశంగా మారింది. అయితే గాయం ఉన్నప్పటికీ, రెండో ఇన్నింగ్స్‌లో స్టోక్స్ బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉందని బోర్డు వర్గాలు స్పష్టం చేశాయి. ఈ యాషెస్ సిరీస్ మొత్తంలోనే గాయాలు ఇంగ్లండ్‌ను తీవ్రంగా వెంటాడుతున్నాయి. మార్క్ వుడ్ బ్రిస్బేన్ టెస్ట్ తర్వాత, జోఫ్రా ఆర్చర్ అడిలైడ్ టెస్ట్ తర్వాత సిరీస్‌కు దూరమయ్యారు. ఇక గస్ అట్‌కిన్సన్ మెల్‌బోర్న్ టెస్టులో హామ్‌స్ట్రింగ్ గాయానికి గురై, సిడ్నీ టెస్ట్‌కు అందుబాటులో లేకపోయాడు.ఇక మ్యాచ్ విషయానికి వస్తే తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 384 పరుగులకు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా 567 పరుగులకు ఆలౌట్ అయింది. దాంతో ఆసీస్ 183 పరుగుల ఆధిక్యం సాధించింది. ఇక రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ జట్టు మూడో సెషన్‌లో లీడింగ్‌లోకి వచ్చినప్పటికీ సగం వికెట్లు కోల్పోయింది. యువ బ్యాటర్ జాకబ్ బేతెల్ సెంచరీతో పోరాడుతుండగా.. బెన్ డకెట్, హ్యారీ బ్రూక్ చెరో 42 పరుగులు చేసి అవుటయ్యారు. గాయం కారణంగా గ్రౌండ్ వీడిన కెప్టెన్ బెన్ స్టోక్స్ మాత్రం ఐదు వికెట్లు పడినా క్రీజులోకి రాలేదు. 55 ఓవర్లు ముగిసే సమయానికి ఇంగ్లండ్ 228/5 పరుగులు చేసింది.

# ముదురుతున్న ఇండియా–బంగ్లా క్రికెట్ వివాదం..



బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్) నుంచి భారత స్పోర్ట్స్ ప్రెజెంటర్ రిధిమా పాఠక్ స్వచ్ఛందంగా తప్పుకున్నట్లు స్పష్టం చేశారు. భారత్ – బంగ్లాదేశ్ మధ్య రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. అయితే బంగ్లా మీడియా మాత్రం ఆమెను తొలగించారనే వార్తలు వెలువరిస్తోంది. బీసీసీఐ ఆదేశాలతో ముస్తాఫిజూర్ రహ్మాన్‌ను విడుదల చేయడం, ఐపీఎల్ ప్రసారాలపై నిషేధం వంటి పరిణామాల మధ్య ఈ వార్తలు వెలువడ్డాయి. ఈ వివాదం క్రీడా రంగంపై ప్రభావం చూపుతోంది. భారత్– బంగ్లాదేశ్ మధ్య క్రికెట్ సంబంధాలు రోజురోజుకూ మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఇలాంటి సమయంలో బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్) నుంచి భారత స్పోర్ట్స్ ప్రెజెంటర్ రిధిమా పాఠక్‌ను తొలగించారన్న వార్తలు సంచలనం సృష్టించాయి. అయితే ఈ ప్రచారాన్ని రిధిమా పూర్తిగా ఖండిస్తూ, బీపీఎల్ హోస్టింగ్ ప్యానెల్ నుంచి తప్పుకోవడం తన సొంత నిర్ణయమేనని స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో భారత్ – బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో, క్రికెట్ రంగంలో కూడా దాని ప్రభావం కనిపిస్తోంది. ఈ క్రమంలో బీపీఎల్ నుంచి రిధిమా పాఠక్‌ను బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) తొలగించిందని అక్కడి మీడియా కథనాలు ప్రచారం చేశాయి. అయితే వాటికి రిధిమా సోషల్ మీడియా వేదికగా స్పష్టత ఇచ్చారు.“నన్ను తొలగించలేదు, నేను స్వయంగా తప్పుకున్నాను” అని రిధిమా పాఠక్ అధికారికంగా పేర్కొంది. “గత కొన్ని గంటలుగా నేను బీపీఎల్ నుంచి డ్రాప్ అయ్యానన్న ప్రచారం జరుగుతోంది. అది నిజం కాదు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, నేను స్వయంగా ఈ లీగ్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాను. నాకు ఎప్పుడూ నా దేశమే ముందు. ఏ ఒక్క అసైన్‌మెంట్‌కన్నా క్రికెట్‌పై నాకు ఉన్న గౌరవం చాలా ఎక్కువ” అని సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేశారు. “సంవత్సరాలుగా ఈ ఆటకు నిజాయితీ, గౌరవం, అంకితభావంతో సేవ చేస్తున్నాను. అది ఎప్పటికీ మారదు. నేను ఎప్పుడూ క్రికెట్ విలువలు, నిజం, స్పష్టత కోసం నిలబడతాను. క్రికెట్‌కు నిజం కావాలి అంతే. ఇక ఈ విషయంపై మరిన్ని వ్యాఖ్యలు చేయను” అని పేర్కొన్నారు.ఈ వివాదాలు అన్నింటికి ప్రధాన మూలం కోల్‌కతా నైట్ రైడర్స్ నుంచి బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజూర్ రహ్మాన్‌ను విడుదల చేయాలంటూ బీసీసీఐ ఆదేశించడమే. ఈ నిర్ణయం తర్వాత బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రతిస్పందిస్తూ ఐపీఎల్ ప్రసారాలపై దేశవ్యాప్తంగా నిషేధం విధించింది. టీ20 వరల్డ్‌కప్ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు మార్చాలంటూ ఐసీసీకి లేఖ రాసింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే బీపీఎల్ నుంచి రిధిమా తప్పుకున్నారని ప్రచారం జరిగింది.ఇక ఈ వ్యవహారంలో ఐసీసీ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు గట్టి హెచ్చరిక చేసినట్లు సమాచారం. భారత్‌లోనే టీ20 వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడాల్సిందేనని, లేకపోతే మ్యాచ్‌లు ఫోర్ఫిట్ అయ్యే ప్రమాదం ఉందని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. దీంతో బీసీబీ ఆశలకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్టయింది. భారత్ – బంగ్లాదేశ్ మధ్య కొనసాగుతున్న ఈ వివాదం, కేవలం క్రికెట్‌కే కాకుండా ఇతర క్రీడా రంగాలపైనా ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# న్యూజిలాండ్ సిరీస్‌కు శ్రేయాస్ అయ్యర్ ఫుల్ ఫిట్..




గాయం నుంచి కోలుకున్న టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు.. ఫిట్‌నెస్ క్లియరెన్స్ పొందాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ స్వయంగా ఈ విషయాన్ని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు తెలియజేసినట్లు సమాచారం. దీంతో అయ్యర్ జనవరి 11 నుంచి ప్రారంభమయ్యే సిరీస్‌కు శ్రేయాస్ సిద్ధంగా ఉన్నాడు. అయితే అయ్యర్ ఫిట్‌నెస్ సాధించకపోతే రుతురాజ్ గైక్వాడ్‌ను తీసుకోవాలనుకున్నా.. తాజా పరిణామం వల్ల ఛాన్స్ మిస్ అయ్యాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో గాయపడిన విషయంతో తెలిసిందే. దీంతో అతడు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్‌లో చేరాడు. ఫిట్‌నెస్ సాధించి త్వరగానే బయటకు వస్తాడనుకున్నా.. గాయం తీవ్రతతో అది జరగలేదు. ఈ నేపథ్యంలో ఇంకా ఒక మ్యాచ్ సిములేషన్ మిగిలి ఉండగానే న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు శ్రేయాస్ అయ్యర్‌ను ఎంపిక చేసింది బీసీసీఐ. అయితే తమ ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు అనుగుణంగా అయ్యర్ ఎంపిక ఉంటుందని బీసీసీఐ అప్పుడు పేర్కొంది. దాని ప్రకారమే తాజాగా ఈ స్టార్ బ్యాటర్ ఫిట్‌నెస్ క్లియరెన్స్ పొందాడు. అతను పూర్తి ఫిట్‌గా ఉండి ఆడటానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ మేరకు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ స్వయంగా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు లేఖ రాసినట్లు.. శ్రేయాస్ అయ్యర్ ఫిట్‌నెస్ క్లియరెన్స్ గురించి తెలియజేసినట్లు సమాచారం. కాగా, బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ నుంచి శ్రేయాస్ అయ్యర్‌కు ఫిట్‌నెస్ క్లియరెన్స్ వచ్చిన నేపథ్యంలో.. ఈ స్టార్ బ్యాటర్ జనవరి 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్న న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌లో పాల్గొనడానికి అనుమతి పొందినట్లు సమాచారం.కాగా, శ్రేయాస్ అయ్యర్ గాయం నుంచి కోలుకుంటున్న సమయంలో.. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ కోసం భారత జట్టు ప్లేయింగ్ ఎలెవన్‌లో రుతురాజ్ గైక్వాడ్ పేరును అనుకుంది బీసీసీఐ. అయ్యర్ ఫిట్‌నెస్ సాధించకపోతే రుతురాజ్‌ను ఆడించాలని అనుకున్నారు. అయితే అయ్యర్ జట్టులోకి తిరిగి రావడంతో.. తుది జట్టులో గైక్వాడ్ ఉండే అవకాశం లేదు. దక్షిణాఫ్రికా సిరీస్‌లో రాణించినప్పటికీ ఆ బ్యాటర్ ఛాన్స్ మిస్ అయ్యాడు. దీంతో శ్రేయాస్ అయ్యర్ 4వ స్థానంలో బరిలోకి దిగే అవకాశం ఉంది. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా శ్రేయాస్ అయ్యర్ తీవ్రంగా గాయపడ్డాడు. క్యాచ్ పట్టే ప్రయత్నంలో అయ్యర్ పొత్తికడుపు భాగంలో గాయం అయింది. దీంతో అతడి స్ప్లీన్ (ప్లీహం) చీలికకు గురై.. అంతర్గత రక్తస్రావం జరిగింది. దీంతో వెంటనే అతడిని సిడ్నీలోని ఆసుపత్రికి తీసుకువెళ్లి ఐసీయూలో చికిత్స అందించారు. ఆ తర్వాత బెంగళూరులో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో చేరాడు.

**న్యూజిలాండ్ వన్డే సిరీస్ టీమిండియా జట్టు (అంచనా) :**

రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, నితీశ్ రెడ్డి, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్

# గంభీర్‌పై తొందరపాటు నిర్ణయం వద్దు!



టీమిండియాలో స్ప్లిట్ కోచింగ్ అవసరమనే చర్చపై మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ స్పందించాడు. గౌతమ్ గంభీర్‌పై తొందరపాటు నిర్ణయాలు వద్దని, సహనం చూపాలని బీసీసీఐకి సూచించాడు. వైట్ బాల్ క్రికెట్‌లో గంభీర్ ట్రాక్ రికార్డ్ బాగుందని, కోచ్‌కు సమయం ఇవ్వాలని అన్నాడు. విమర్శలతో పాటు ప్రశంసలు కూడా ఉండాలని, ప్రస్తుతానికి స్ప్లిట్ కోచింగ్ అవసరం లేదని హర్భజన్ అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ తర్వాత గంభీర్‌పై పూర్తి స్థాయి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. టీమిండియాలో స్ప్లిట్ కోచింగ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. వైట్ బాల్, రెడ్ బాల్ ఫార్మాట్లకు వేర్వేరు కోచ్‌లు అవసరమనే చర్చ జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, సహనం చూపాలని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ బీసీసీఐకి స్పష్టమైన హెచ్చరిక చేశాడు. 2024లో న్యూజిలాండ్‌తో, 2025లో దక్షిణాఫ్రికాతో జరిగిన హోమ్ టెస్టు సిరీస్‌లలో భారత్ పరాజయం పాలవ్వడంతో గంభీర్‌పై విమర్శలు పెరిగాయి. ముఖ్యంగా రెడ్ బాల్ క్రికెట్‌లో ఫలితాలు రాకపోవడంతో స్ప్లిట్ కోచింగ్ అవసరం అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే, గంభీర్‌కు వైట్ బాల్ క్రికెట్‌లో మంచి ట్రాక్ రికార్డ్ ఉందని, కొత్తగా బాధ్యతలు తీసుకున్న కోచ్‌కు కొంత సమయం ఇవ్వాల్సిందేనని హర్భజన్ స్పష్టం చేశాడు.“భారత జట్టు కోచ్‌గా ఉండటం అంత ఈజీ కాదు. ఏడాది పొడవునా జట్టుతో ట్రావెల్ చేయాలి, సెలెక్షన్లపై దృష్టి పెట్టాలి, ప్రతి మ్యాచ్ ఫలితానికి బాధ్యత వహించాలి. కోచ్ ఎప్పుడూ గేమ్‌లో పూర్తిగా ఇన్వాల్వ్ అయి ఉండాలి” అని హర్భజన్ అన్నాడు.భారత క్రికెట్ ఫ్యాన్స్ మెంటాలిటీపై కూడా హర్భజన్ పరోక్షంగా విమర్శలు చేశాడు. “మన దేశంలో టీమ్ బాగా ఆడితే ఎవరూ మాట్లాడరు. అదే ఓడితే మాత్రం వెంటనే కోచ్‌ను టార్గెట్ చేస్తారు. విమర్శలు తప్పు కాదు, కానీ విజయాలప్పుడు ప్రశంసలు కూడా ఇవ్వాలి” అని వ్యాఖ్యానించాడు.స్ప్లిట్ కోచింగ్ విధానం ప్రస్తుతం అవసరం లేదని హర్భజన్ అభిప్రాయపడ్డాడు. వేర్వేరు కోచ్‌లు ఉంటే కమ్యూనికేషన్ గ్యాప్, గందరగోళం వచ్చే అవకాశం ఉందని హెచ్చరించాడు. “ఇప్పుడే కోచింగ్‌ను విడగొట్టాల్సిన అవసరం లేదు. ఓపిక పట్టాలి. భవిష్యత్తులో అవసరం అనిపిస్తే అప్పుడు చేయొచ్చు. కానీ ఇప్పుడే కాదు” అని స్పష్టం చేశాడు. గంభీర్‌కు పెద్ద పరీక్ష భారత్ వేదికగా జరగనున్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న భారత్, టైటిల్ గెలవకపోతే గంభీర్‌పై ఒత్తిడి మరింత పెరిగే అవకాశముంది.

# మళ్లీ సెంచరీ బాదిన టీనేజ్ సెన్సేషన్..



విజయ్ హజారే ట్రోఫీ, అండర్ 19 ఆసియా కప్‌లలో అదరగొట్టిన వైభవ్ సూర్యవంశీ.. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న యూత్ వన్డే సిరీస్‌లోనూ అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడో మ్యాచ్‌లో 9 ఫోర్లు, 10 సిక్సులతో సెంచరీ (127) బాదాడు. అంతకుముందు జరిగిన రెండో వన్డేలోనూ 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి.. యూత్ వన్డే చరిత్రలో అత్యంత వేగంగా అర్ధ శతకం సాధించిన ఆటగాడిగా నిలిచాడు వైభవ్ సూర్యవంశీ. ఇటీవల విజయ్ హజారే ట్రోఫీ 2025–26, అండర్ 19 ఆసియా కప్‌లో అద్భుత ప్రదర్శన చేసిన టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ.. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న అండర్ 19 వన్డేలో కూడా కొనసాగిస్తున్నాడు. దక్షిణాఫ్రికాతో మూడు యూత్ వన్డే సిరీస్‌లో భాగంగా బెనోని వేదికగా జరిగిన మూడో మ్యాచ్‌లో మరో సెంచరీ బాదాడు. 74 బంతుల్లో 9 ఫోర్లు, 10 సిక్సులతో 127 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ అరోన్ జార్జ్‌తో కలిసి 227 పరుగులు భాగస్వామ్యం నెలకొల్పాడు. అంతకుముందు జరిగిన రెండో యూత్ వన్డేలో.. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది.. యూత్ వన్డే చరిత్రలో అత్యంత వేగంగా అర్ధ శకతం సాధించిన ప్లేయర్‌గా నిలిచాడు వైభవ్ సూర్యవంశీ. భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఫార్మాట్ అనే తేడా లేకుండా చెలరేగిపోతున్నాడు. ఆయుశ్ మాత్రే దూరమవడంతో దక్షిణాఫ్రికా సిరీస్‌లో భారత్ జట్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. కాగా, బుధవారం (జనవరి 7) జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు.. ఓపెనర్లు ఆరోన్ జార్జ్ (118), వైభవ్ సూర్యవంశీ (127) మంచి స్టార్ట్ ఇచ్చారు. సౌతాఫ్రికా బౌలర్లను ఒక ఆట ఆడుకున్నారు. జార్జ్ ఫోర్లతో పరుగుల వరద పారించగా.. వైభవ్ సూర్యవంశీ సిక్సులతో విరుచుకుపడ్డాడు. ఫోర్ల కంటే ఎక్కువగా సిక్సులే బాదాడు ఈ చిచ్చరపిడుగు.ఓపెనర్లు ఇద్దరు పెవిలియన్ చేరడంతో.. బరిలోకి దిగిన వేదాంత్ త్రివేది (34) కాస్త నిలకడగా ఆడాడు. ఈ క్రమంలో మైకెల్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి డగౌట్‌కు చేరాడు. ఆ తర్వాత వచ్చిన హర్వన్ష్ పనగరియా (2) రనౌట్ అయ్యాడు. 40 ఓవర్లలే నాలుగు వికెట్లు కోల్పోయి 304 పరుగులు చేసింది టీమ్ఇండియా. ఈ సిరీస్‌లో ఇప్పటికే 2–0 తేడాతో భారత్ అధిక్యంలో ఉంది. కాగా, ఈ సిరీస్ అటు దక్షిణాఫ్రికాతో పాటు భారత్‌కు.. త్వరలో జరగబోయే సన్నాహకంగా ఉపయోగపడుతున్నాయి. జింబాబ్వే, నమీబియా వేదికగా జనవరి 15 నుంచి అండర్ 19 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది.మరోవైపు, ఇటీవలి కాలంలో వైభవ్ సూర్యవంశీ ప్రతి రెండు, మూడు ఇన్నింగ్స్‌లకు ఒక సుడిగాలి అర్ధ శతకం లేదా సెంచరీ నమోదు చేస్తున్నాడు. ఇప్పటికే ఈ యువ సంచనలం పలు రికార్డులు బద్దలుకొట్టాడు. ఇటీవల కాలంలో వైభవ్ సూర్యవంశీ సృష్టించిన రికార్డులు ఇవే.




## ఇద్దరు భామల మధ్య నలిగిపోయిన రవితేజ..




మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో వస్తున్న 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమా ట్రైలర్ విడుదలైంది. ఇద్దరు హీరోయిన్ల మధ్య నలిగిపోతూ, తనదైన కామెడీతో రవితేజ అలరించారు. సంక్రాంతికి రానున్న ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్, ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఉందని ట్రైలర్ చూస్తే అర్ధమవుతోంది. మాస్ సినిమాలతో అలరించిన రవితేజ, ఈసారి ఫ్యామిలీ ఆడియన్స్ ని ఆకట్టుకోవడానికి సిద్ధమయ్యారు. రవితేజ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 13న ఈ సినిమాని థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ట్రైలర్ ను లాంచ్ చేశారు.ఇందులో ఇద్దరు భామల మధ్య నలిగిపోయే వ్యక్తిగా రవితేజ తన మార్క్ కామెడీతో అలరించారు. గత కొంతకాలంగా మాస్ సినిమాలు చేసిన రవితేజ.. ఈసారి ఫ్యామిలీ ఆడియన్స్ ని ఆకట్టుకోడానికి పక్కా ఫ్యామిలీ ఎంటర్టైనర్ తో రాబోతున్నట్లు ట్రైలర్ తో క్లారిటీ ఇచ్చారు.

## పెళ్లి తర్వాత సమంత కొత్త సినిమా..




నటి పూనమ్ కౌర్ ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూతో మరోసారి వార్తల్లో నిలిచారు. తన వివాదాల గురించి, ఇండస్ట్రీలో జరుగుతున్న విషయాల గురించి ఆమె షాకింగ్ విషయాలను బయటపెట్టారు. ఒక హీరోయిన్ మోజులో పడి టాలీవుడ్ దర్శకుడు ఒకరు తన భార్యను తీవ్రంగా కొట్టాడని, దాంతో ఆమె కోమాలోకి వెళ్లిందని సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఘటన తెలుగు ఫిలిం ఇండస్ట్రీలోనే జరిగిందని, ఆ డైరెక్టర్ జీవితాన్ని కాపాడటానికి ఆయన భార్య జరిగిన దారుణాన్ని ఎవరికీ చెప్పలేదని తెలిపారు. నటి పూనమ్ కౌర్ తెలుగు తెరపై కనిపించి చాలా కాలమైంది. చివరగా ఆమె 2022లో 'నాతిచరామి' అనే సినిమా చేసింది. అది అసలు ఎప్పుడు వచ్చిందో జనాలకు తెలియకుండానే వెళ్లిపోయింది. సినిమాలు చేయకపోయినా, సోషల్ మీడియా పోస్టులతో పూనమ్ వార్తల్లో నిలుస్తూనే ఉంటారు. మహిళల సమస్యలు, సామాజిక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుంటారు. అప్పుడప్పుడు పరోక్షంగా ఎవరినో ఒకరిని టార్గెట్ చేస్తున్నట్లుగా ట్వీట్లు చేస్తూ వివాదం రేపుతుంటారు. అయితే రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ కారణంగా మరోసారి పూనమ్ వార్తల్లో నిలిచారు.ఇటీవల పూనమ్ కౌర్ ట్వీట్ చేస్తూ.. "నువ్వు సొంతిల్లు కట్టుకోడానికి వేరేవాళ్ల కొంపని కూల్చేశావు. బాధాకరం. బాగా చదువుకున్న, సాధికారత కలిగిన ఆ నార్సిసిస్టిక్ మహిళ పెయిడ్ పీఆర్ క్యాంపెయిన్‌లతో కీర్తింపబడుతోంది. డబ్బులు ఉంటే బలహీనమైన, నిరాశలో ఉన్న పురుషులను కొనుగోలు చెయ్యొచ్చు" అని ఎక్స్ లో పోస్ట్ పెడుతూ హార్ట్ బ్రేక్ ఎమోజీని జోడించారు. పూనమ్ ఈ ట్వీట్‌లో ఎవరి పేరూ ప్రస్తావించనప్పటికీ, సరిగ్గా సమంత రూత్ ప్రభు – రాజ్ నిడిమోరు పెళ్లి చేసుకున్న టైంలో పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. సమంతని ఉద్దేశించే ఈ కామెంట్స్ చేసిందని నెటిజన్లు అభిప్రాయపడ్డారు. దీనిపై పూనమ్ స్పందించారు. పూనమ్ కౌర్ ఓ యూట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ ట్వీట్ గురించి యాంకర్ ప్రస్తావించగా.. దాని వెనుక ఉన్న అసలు విషయాన్ని బయటపెట్టారు. ఒక హీరోయిన్ మోజులో పడి ఓ డైరెక్టర్ తన భార్యని కొడితే ఆమె కోమాలోకి వెళ్లిందని సంచలన ఆరోపణలు చేశారు. "నాకు నిజంగా ఏదైనా మనసుకి తగిలితే దానిపై ట్వీట్ చేస్తాను. నేనేదో ఊరికే సరదాగా అలాంటి పోస్టులు పెట్టను. నాకు హార్ట్‌కు టచ్ అయితేనే మాట్లాడతాను. మీకు తెలుసా.. ఒక హీరోయిన్ కోసం ఓ డైరెక్టర్ తన వైఫ్ ని చిత్రహింసలకు గురి చేశాడు. అతడు తీవ్రంగా కొట్టడంతో ఆమె కోమాలోకి వెళ్లింది. ఇది మన తెలుగు ఫిలిం ఇండస్ట్రీలోనే జరిగింది" అని పూనమ్ అన్నారు.

# హీరోయిన్‌గా ఐశ్వర్యరాయ్, ఏఆర్ రెహమాన్ మ్యూజిక్..





జఉమెగాస్టార్ చిరంజీవి ఉ దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో రాబోతున్న 'మెగా 158'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని ఖఎచీ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది. ఈ సినిమాలో చిరంజీవి తండ్రి పాత్రలో కనిపిస్తారనే టాక్ ఉంది. అలాగే ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తారని రూమర్లు వినిపిస్తున్నాయి. మరోవైపు ఐశ్వర్య రాయ్, మోహన్ లాల్ కీలక పాత్రల్లో కనిపించవచ్చన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కథలో మార్పులు చేస్తూ సినిమాను కొత్త కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్నారని సమాచారం. వరుస సినిమాలతో బిజీగా కొనసాగుతోన్న మెగాస్టార్ చిరంజీవి మరో భారీ ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'మన శంకర వరప్రసాద్ గారు' తర్వాత, దర్శకుడు బాబీ కొల్లితో కలిసి చేయనున్న 158వ సినిమా (వర్కింగ్ టైటిల్స్: పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ, లోహిత్ భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ మెగాస్టార్ మాస్ ఇమేజ్‌ను మరో లెవల్‌లో చూపిస్తుందన్న హైప్‌ను క్రియేట్ చేసింది. టెక్నికల్ టీమ్ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మాలీవుడ్ టాప్ డీఓపీ నిమిష్ రవి సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టనున్నారని సమాచారం. ఆయన 'కురుప్', 'కింగ్ ఆఫ్ కొత్త', 'లక్కీ భాస్కర్' వంటి చిత్రాలకు పనిచేసిన అనుభవం ఈ సినిమాకు ప్లస్ అవుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సినిమా విషయంలో క్యాస్టింగ్ గురించి కూడా ఆసక్తికరమైన టాక్స్ వినిపిస్తున్నాయి. చిరంజీవి సరసన హీరోయిన్ ఎవరు అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే మెగాస్టార్‌కు కూతురు పాత్రలో ఓ యంగ్ అప్‌కమింగ్ హీరోయిన్‌ను ఎంపిక చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో మరో పెద్ద వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బాలీవుడ్ బ్యూటీ, మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ కీలక పాత్రలో నటించనున్నారనే టాక్ హాట్ టాపిక్‌గా మారింది. ఆమె హీరోయిన్‌గా నటిస్తారా? లేక అతిథి పాత్రలో కనిపిస్తారా? అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. అయితే చిరంజీవిఉఐశ్వర్య రాయ్ కాంబినేషన్ అనగానే అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపవుతోంది. ఇక మ్యూజిక్ డైరెక్టర్ విషయంలోనూ రూమర్లు జోరుగా వినిపిస్తున్నాయి. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ.ఆర్. రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించనున్నారని ప్రచారం జరుగుతోంది. జనవరి 6న ఏఆర్ రెహమాన్ పుట్టినరోజు సందర్భంగా ఈ వార్త మరింత వైరల్ అయింది. ఇప్పటికే ఆయన రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాకు సంగీతం అందిస్తున్న నేపథ్యంలో, చిరంజీవిఉబాబీ సినిమాకు కూడా రెహమాన్ ఎంపిక అవుతారన్న అంచనాలు పెరిగాయి. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాలో మరో స్టార్ హీరో ఉంటాడన్న టాక్ కూడా చాలా కాలంగా నడుస్తోంది. మొదట తమిళ స్టార్ కార్తీ పేరు వినిపించగా, ఆ తర్వాత మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ కీలక పాత్రలో నటించనున్నారన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మోహన్ లాల్ ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్న లేటెస్ట్ టాక్ నిజమైతే, చిరంజీవిఉమోహన్ లాల్‌ను ఒకే ఫ్రేమ్‌లో చూడటం అభిమానులకు పెద్ద కంటి పండుగగా మారనుంది. అలాగే బాలీవుడ్ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ కూడా ఈ చిత్రంలో భాగం అవుతారని ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా, సినిమా కథ విషయంలోనూ కొత్త రూమర్లు వినిపిస్తున్నాయి. మొదట అనుకున్న కథకు దగ్గరగా ఇటీవలే మరో సినిమా రావడంతో, అదే తరహా కథను రిపీట్ చేయకూడదన్న ఆలోచనతో బాబీ పూర్తిగా కొత్త కాన్సెప్ట్‌ను సిద్ధం చేస్తున్నారని సమాచారం. అందుకే 'మెగా 158' కథలో కొన్ని కీలక మార్పులు చేస్తున్నారని టాక్. మాస్‌తో పాటు బలమైన ఎమోషన్ ఉండేలా, చిరంజీవిని ఇప్పటివరకు చూడని కొత్త షేడ్‌లో చూపించడమే లక్ష్యంగా ఈ సినిమా డిజైన్ అవుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇవన్నీ నిజమైతే, చిరంజీవి కెరీర్‌లో మరో మైలురాయిగా ఈ సినిమా నిలిచే అవకాశం ఉందన్న అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి.

## పెళ్లి తర్వాత సమంత కొత్త సినిమా..




స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు నటిస్తున్న క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ మా ఇంటి బంగారం మళ్లీ వార్తల్లో నిలిచింది. దర్శకురాలు నందినీ రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన కొత్త పోస్టర్‌ను సమంత విడుదల చేయగా, సినిమాపై అంచనాలు పెరిగాయి. పవర్‌ఫుల్ లుక్‌లో సమంత కనిపించడం అభిమానులను ఆకట్టుకుంది. జనవరి 9న ఉదయం 10 గంటలకు టీజర్ విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సమంత స్వయంగా నిర్మిస్తున్న ఈ సినిమా ఆమె కెరీర్‌లో ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌గా నిలవనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టాలీవుడ్‌లో అగ్ర కథానాయికగా తనదైన గుర్తింపు సంపాదించిన సమంత, సినిమాలు మాత్రమే కాకుండా వెబ్ సిరీస్‌లు, పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకుంది. 'ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి వెబ్ సిరీస్‌లతో బాలీవుడ్, ఓటీటీ మార్కెట్‌లోనూ తన స్థాయిని చాటుకుంది. ఇదే సమయంలో వ్యక్తిగత జీవితంలోనూ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన సమంతపై ఇటీవల రెండో పెళ్లి అంశానికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. అయితే ఆమె వ్యక్తిగత జీవితం కన్నా ప్రొఫెషనల్ కెరీర్‌పైనే అభిమానుల దృష్టి ఎక్కువగా ఉంది. ఇప్పటికే నిర్మాతగా కూడా అడుగులు వేసిన సమంత, తన సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా ముందుకు సాగుతున్నారు. తెలుగులో ఇటీవల 'శుభం' సినిమాలో చిన్న క్యామియోతో కనిపించిన ఆమె నుంచి పూర్తి స్థాయి థియేట్రికల్ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆ నిరీక్షణకు తెర దించుతూ సమంత నటిస్తున్న క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ మా ఇంటి బంగారం ఇప్పుడు మళ్లీ వార్తల్లో నిలిచింది. ఈ సినిమాకు సంబంధించిన తాజా పోస్టర్‌ను సమంత స్వయంగా విడుదల చేయడంతో అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపైంది. నందినీ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సమంతఉనందినీ రెడ్డి కాంబినేషన్‌లో మూడో చిత్రం కావడం విశేషం. 'ఓ బేబీ' తర్వాత ఈ జోడీ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. తాజా మాస్ పోస్టర్‌లో సమంత పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్‌లో కనిపించడంతో ఈసారి ఆమె పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నట్లు స్పష్టమవుతోంది. ఇప్పటివరకు చేసిన పాత్రలకు పూర్తి విరుద్ధంగా, ఈ సినిమాలో క్రైమ్ యాక్షన్ నేపథ్యంలోని పాత్రలో సమంత కనిపించబోతున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా జనవరి 9న ఉదయం 10 గంటలకు ఈ సినిమా టీజర్ విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. "మీరు చూస్తా ఉండండి.. మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది" అనే క్యాప్షన్‌తో సమంత ఈ పోస్టర్‌ను షేర్ చేయగా, అభిమానులు 'క్వీన్ ఈజ్ బ్యాక్' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. చాలా కాలంగా ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడంతో ఈ సినిమా ఆగిపోయిందేమోనని అనుకున్న అభిమానులకు ఈ పోస్టర్ సాలిడ్ రిలీఫ్ ఇచ్చింది.

## తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట...




సంక్రాంతికి విడుదలయ్యే తెలుగు సినిమాలకు తెలంగాణ హైకోర్టు భారీ ఊరట కల్పించింది. టికెట్ ధరలు పెంచడానికి వీల్లేదంటూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు ప్రస్తుతం విడుదలవుతున్న చిత్రాలకు వర్తించవని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో రాజాసాబ్, మన శంకర వరప్రసాద్ గారు చిత్రాల నిర్మాతలు టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోల అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకునే వెసులుబాటు కలిగింది. హైకోర్టు నిర్ణయంతో సంక్రాంతి బాక్సాఫీస్‌పై సానుకూల ప్రభావం పడే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. సంక్రాంతి కానుకగా విడుదలకు సిద్ధమవుతున్న భారీ తెలుగు చిత్రాలకు తెలంగాణ హైకోర్టు తాజా ఆదేశాలతో భారీ ఊరట లభించింది. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అంశంపై గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పు అన్ని సినిమాలకు వర్తించదని స్పష్టం చేస్తూ, ఆ ఉత్తర్వులను కేవలం 'పుష్ప 2', 'ఓజీ', 'గేమ్ ఛేంజర్', 'అఖండ 2' చిత్రాలకే పరిమితం చేస్తూ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో సంక్రాంతి బరిలో ఉన్న ది రాజా సాబ్ , మన శంకర వరప్రసాద్ గారు చిత్రాల నిర్మాతలకు న్యాయపరమైన ఊరట లభించినట్లైంది. ఈ నిర్ణయంతో ఈ సినిమాలు టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోల అనుమతుల కోసం మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఏర్పడింది. టికెట్ ధరలు పెంచడానికి వీల్లేదంటూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు తమకు తీవ్ర నష్టాన్ని కలిగించేలా ఉన్నాయని పేర్కొంటూ 'ది రాజా సాబ్', 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రాల నిర్మాతలు ఇటీవల హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్ ముందు వేర్వేరుగా అప్పీలు దాఖలు చేశారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమాలను సాధారణ టికెట్ ధరలతోనే విడుదల చేస్తే పెట్టుబడులు తిరిగి రాబట్టడం కష్టమని నిర్మాతల వాదన. అందుకే టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. న్యాయస్థానంలో జరిగిన విచారణ సందర్భంగా నిర్మాతల తరఫు న్యాయవాదులు కీలక వాదనలు వినిపించారు. ఇప్పటికే టికెట్ ధరల పెంపు, అదనపు షోల అనుమతుల కోసం రాష్ట్ర హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నామని, ఆ దరఖాస్తులను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే సినిమా విడుదల తేదీలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్లను అత్యవసరంగా విచారించాలని విజ్ఞప్తి చేశారు. అయితే అత్యవసర విచారణ అవసరం లేదని కోర్టు స్పష్టం చేస్తూ, బుధవారం పూర్తి స్థాయిలో విచారణ జరిపింది.విచారణ అనంతరం హైకోర్టు ఇచ్చిన తాజా ఆదేశాలతో పరిస్థితి మారిపోయింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన టికెట్ ధరలపై ఆంక్షలు అన్ని సినిమాలకు వర్తించవని, అవి ఇప్పటికే పేర్కొన్న కొన్ని చిత్రాలకు మాత్రమే పరిమితమని న్యాయస్థానం తేల్చి చెప్పింది. దీని ద్వారా 'ది రాజా సాబ్', 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రాలకు టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల విషయంలో అడ్డంకులు తొలగినట్లయ్యాయి.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com